

పుత్తూరు పట్టణంలో రథోత్సవం ఊరేగుతున్న ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## విద్యుత్‌షాక్ గురై బాలుడు మృతి



పుంగనూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త
పావురాలను పట్టుకోబోయి ఒక బాలుడు విద్యుత్‌తీగల బారినపడి తీవ్రగాయాలపాలై మరణించిన సంఘటన పుంగనూరు పట్టణంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. కొత్తపేటకు చెందిన విశ్రాంత ఆర్మీ అధికారి రఫీక్ తన కుటుంబంతో పాటూ నివసిస్తున్నారు. వీరికి తొమ్మిదో తరగతి చదువుతున్న దౌలత్ అనే కుమారుడు ఉన్నాడు. దౌలత్ శనివారం ఉదయం నమాజ్‌కు వెళ్ళి వచ్చి తన ఇంటి పక్కన ఉన్న రేకుల షెడ్‌పై ఉన్న పావురాలను గమనించి వాటిని పట్టుకునేందుకు షెడ్డుపైకి ఎక్కాడు. షెడ్డుపైన ఉన్న విద్యుత్‌తీగెలను బాలుడు గుర్తించకపోవడంతో అకస్మాత్తుగా తీగెలబారిన పడడంతో వాటిమధ్య చిక్కుకుపోయాడు. తెల్లవారుజామున జరిగిపోయిన ఈ సంఘటన నుంచి తేరుకున్న ప్రజలు లైన్‌కు వచ్చే విద్యుత్ సరఫరాను ఆపివేయించారు. ఈవిషయం తెలుసుకున్న ముని ్సపల్ ఛైర్మన్ అలీంబాషా దౌలత్‌ను హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే బాలుడు మృతిచెందాడని వైద్యులు ధృవీకరించారు. దౌలత్ మరణంతో రఫీక్‌కుటుంబం ఆవేదన

## టిటిడి పరిపాలన భవనంలో అగ్నిప్రమాదం





### డిఇఇ భాస్కర్ కార్యాలయంలో ఫైళ్ళు దగ్ధం -ఉలిక్కిపడిన ఉద్యోగులు

తిరుమల, ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:
మినీసచివాలయమైన ధార్మికసంస్థ టిటిడి ప్రధాన పరిపాలన భవనంలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (బైపాస్‌రోడ్డు సబ్‌డివిజన్) కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించింది. ఛాంబర్‌లో రోజువారీగా పూజాకార్యక్రమాలు నిర్వహించేందుకు దీపం వెలిగించారు. దీపం మంట పక్కనే ఉన్న కాగితాల ఫైల్‌కు తగిలి మంటలు చెలరేగాయి. డిఇఇ ఎన్.భాస్కర్ కార్యాలయంలో దీపం వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో ఫైళ్ళు పాక్షికంగా కాలిపోయాయి. అయితే ఈ వివరాలన్నీ కంప్యూటరీకరణ చేయడం, ఇ ఫైలింగ్ విధానం అమలు కావడంతో డాటా అంతా పూర్తిగా సురక్షితంగాఉందని టిటిడి సివిఎస్ఓ శ్రీధర్, సిఇ నాగేశ్వరరావు శనివారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. అయితే కంప్యూటర్‌లో సంక్షిప్తమైన ఫైళ్ళు ప్రింట్ తీసిన కాగితాలు కాలిపోయినట్లు టిటిడి సిఇ వివరణ ఇచ్చారు. ఇటీవల టిటిడి నిధులతో తిరుపతిలో వేసిన రోడ్లునిర్మాణానికి సంబంధించిన ఫైల్స్ ఇందులో లేవని చెప్పారు. ఈ అగ్నిప్రమాదంపై విచారణ చేస్తున్నామని సివిఎస్ఓ శ్రీధర్ తెలిపారు. మొత్తానికి టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నిధులు దుర్వినియోగం. అక్రమాలపై ప్రభుత్వ విజిలెన్స్ విచారణ చేపట్టిన సమయంలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంతో టిటిడిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. టిటిడి యంత్రాంగం ఉలిక్కిపడింది. అయితే దీపం వెలిగించడంతోనే ఈ ప్రమాదం జరిగిందా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని విజిలెన్స్ చీఫ్ తెలిపారు.

## ప్రతి పంచాయితీలో నర్సరీ

### జూపార్క్‌కు ఏడాదికి 5 కోట్ల టిటిడి నిధులు

### శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు



తిరుపతి రవాణా, ఆగస్టు 17, ప్రభాతవార్త
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పచ్చదనాన్ని పెంపొందించాలని, దానికోసం రాష్ట్రంలో 14 వేల పంచాయితీలలో నర్సరీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రభుత్వానికి, రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. తిరుపతి పర్యటనలో భాగంగా శనివారం శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాలను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభాపతికి జూ పార్క్ క్యూరేటర్ సెల్వం, ఆంధ్రప్రదేశ్ ఆర్‌అండ్‌బి సర్కిల్ అధికారిని యశోధ బాయ్, జిల్లా సిసిఎఫ్ నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సతీష్ ఘన స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి జూపార్క్‌లో సందర్శించి మొక్కలు నాటారు. శాసన సభావతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గత 24 ఏళ్ల తర్వాత తాను వెంకటేశ్వర జంతుప్రదర్శనశాల సందర్శించానని, సందర్శకులను ఆకర్షించడానికి కొత్త జంతువులను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌వి జూపార్కును అభివృద్ధి చేయడానికి టిటిడి నుంచి 5 కోట్ల రూపాయిలు ప్రతి ఎట మంజూరు చేసేలా తాను లేఖ రాస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసే నర్సరీలను డ్వాక్రా సంఘాల పరిరక్షణకు అప్పగించి, సంఘాల మహిళలకు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం అవసరమైతే కొంత బడ్జెట్‌ను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యావరణహితం కోసం ప్రజలు నూతన ఆలోచనలు చేయడం హర్షించదగ్గ విషయమని, మిద్దెతోటల పెంపకంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లతో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకొస్తామన్నారు. జగన్ ప్రతిపక్ష హోదా చట్ట పరిధిలో వ్యవహరిస్తామన్నారు. జగన్ అసెంబ్లీకి వచ్చి అవకాశం అడిగితే తప్పక కల్పిస్తానని స్పష్టం చేశారు. శాసనసభలో కొత్తగా ఎన్నికైన 88 మంది శాసనసభ్యులు ఉన్నారని, వారందరికీ సభలో ఎలా మాట్లాడాలి ఏ అంశాలపై మాట్లాడాలి అనే విషయాలతో పాటు ఎలా ప్రవర్తించాలి అన్నదానిపై కూడా అవగాహన కల్పించడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే సభ్యులు అనేక అంశాలపై ప్రస్తావించారని, ఒక్కో సభ్యునికి అసెంబ్లీలో మాట్లాడేందుకు గంట సమయమే కేటాయించాల్సిన అవసరం ఉన్నప్పటికీ రెండు

## జిల్లా అభివృద్ధికి కార్యాచరణ

### - పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఐదేళ్ళకు ప్రణాళిక
### - ప్రతి ఏడాది 15 శాతం వృద్ధి రేటుతో ప్రణాళికల రూపకల్పన : కలెక్టర్



చిత్తూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త:
వికసిత్ ఆంధ్ర-2047లో భాగంగా జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శనివారం వికసిత్ ఆంధ్ర-2047లో భాగంగా కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై జిల్లాలోని వివిధ శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ వికసిత్ ఆంధ్రప్రదేశ్-2047లో భాగంగా జిల్లాకు సంబంధించి 12 అంశాలను ప్రాతిపదికగా చేసుకుని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. జిల్లా స్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవా రంగం వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతులకు లాభసాటి దిశగా చేయాల్సిన అంశాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యత కలిగిన వారిని సిద్ధం చేయడం, టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధి ఇలా ప్రతి రంగంలో వృద్ధికి సంబంధిత శాఖల పరిధిలో సామర్థ్యాలను అంచనా వేసుకుని వున్న ప్రతికూలతలను మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రతి కుటుంబంను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అయ్యే పథకాలు పేదరికంను తగ్గించడానికి అవకాశం వుందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డ్వామా పిడి రాజశేఖర్, పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ విజయకుమార్, జిల్లా ప్రణాళిక అధికారి సాంబశివారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి డాక్టర్ ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు, సమగ్ర శిక్ష ఎపిసి వెంకటరమణారెడ్డి,

## వైద్యులకు రక్షణ ఎక్కడ

### గూడూరు ఏరియా ఆసుపత్రి
### సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా



గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త
ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకే రక్షణ కరువైందని గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ షరీనా డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య సంఘటనకు నిరసిస్తూ గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో వైద్యులు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేసి తమ సంఘీభావం తెలియజేశారు. ప్రైవేటు డాక్టర్లు వీరికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ షరీనా మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించే వైద్యులకి రక్షణ కరువైందని పేర్కొన్నారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. డాక్టర్లు లేకపోతే సమాజం ఉండదని ఇటువంటి దురదృష్టకర సంఘటనలో జరగకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ నిరసనలో డాక్టర్లు రాజా, హరికృష్ణ, జనార్ధన్ రెడ్డి, రోహిణి, మైధిలి, స్వరాజ్యం, రామకృష్ణారావు, బ్రహ్మయ్య, తనూజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తమ్ముడిని దారుణంగా హత్య చేసిన అన్న

- భూతగాదాలే కారణం.. మట్టిగానిపల్లిలో సంఘటన !!

## జనరేటర్‌లో చిక్కుకుని బాలిక మృతి

- తోటి కళాకారులు కన్నీరు మున్నీరు

వార్తలుత మొయిన్‌లో

## అందుబాటులోని గదులను వెంటనే కేటాయించాలి

- -భక్తులు సంతోషపడేలా సేవలు
- -గదుల ఖాళీల వివరాలు నిరంతరాయంగా తెలియాలి
- -టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ చౌదరి



తిరుమల, ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:
దేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన సామాన్యభక్తులకు అసౌకర్యం కలగకుండా ,వసతి కల్పించే విషయంలో అందుబాటులో ఉన్న వాటిని వెంటనే కేటాయించాలని టిటిడి ఈఓ జె.శ్యామల రావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆదేశించారు. టిటిడి ఉద్యోగుల సేవలపట్ల భక్తులు సంతోషపడేలా చూడాలని అన్నారు. వసతికల్పనలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గదుల కోసం ముందస్తుగా పేర్లు నమోదుచేసుకునే భక్తులకు ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు తెలిసే ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు, ఇన్ఫర్మేషన్ కియోస్క్‌లను పనిచేసేలా చూడాలన్నారు. ఎక్కడెక్కడ ఎన్ని గదులు ఖాళీ ఉన్నాయి, లాకర్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే విషయం ప్రకటన చేస్తూ ఉండాలన్నారు. వారాంతం శనివారం తిరుమలలో సామాన్యభక్తుల రద్దీ పెరగడంతో వసతి కల్పనకు సంబంధించి టిటిడి డిప్యూటీ ఈఓ పి.హరీంద్రనాథ్, ఎస్ఇ 2 సత్యనారాయణ, ఇఇలు వేణుగోపాల్, శ్రీనివాసులుతో కలసి టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి తనిఖీలు చేశారు.

## వైద్యుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

### సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ - బెంగాల్ ఘటనపై రోడ్డెక్కిన వైద్య సిబ్బంది



చంద్రగిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త:
వైద్యుల రక్షణ, మరీ ముఖ్యంగా మహిళా వైద్య సిబ్బంది రక్షణ ప్రభుత్వ బాధ్యత అని చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (సిహెచ్‌సి) సూపరింటెండెంట్ డాక్టర్ సి.అరుణ అన్నారు. పశ్చిమ బెంగాల్, కోల్‌కత్తాలోని ఆర్‌జికర్ ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, దారుణ హత్య ఘటనపై శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్, కొటాల పిహెచ్‌సి వైద్యులు, వైద్య సిబ్బంది రోడ్డెక్కారు. మహిళా డాక్టర్‌పై జరిగిన ఘటన దారుణమనీ నినదిస్తూ మహిళా వైద్యుల భద్రత, ఆడపిల్లల భద్రత ప్రభుత్వ బాధ్యత అంటూ గొంతెత్తి నినదిస్తూ ర్యాలీగా టవర్ క్లాక్ వద్దకు చేరుకుని మానవహారం నిర్మించారు. దీంతో రోడ్డుకు నలు వైపులా ట్రాఫిక్ స్థంభించింది. మండుటెండను సైతం లెక్క చేయని వైద్య సిబ్బంది బాధిత వైద్యురాలికి న్యాయం చేయాలనే డిమాండ్‌ను బలంగా వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైట్ డ్యూటీ చేస్తూ మహిళా డాక్టర్ అనుభవించిన నరకం అత్యంత దురదృష్టకరమన్నారు. బాధ్యులైన మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డాక్టర్ హిమబింధు మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో భద్రత లేనప్పు డు ఏ విధంగా మనగలమంటూ నిలదీశారు. వైద్య వృత్తిలో కొనసాగుతున్న ప్రతి మహిళ, యువతుల భద్రత పట్ల కఠిన చట్టాలను తీసుకురావా లన్నారు. డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ పి.శ్రీసస్యశ్రీ, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ కె.కవిత, డాక్టర్‌టి.స్వర్ణలత, డాక్టర్ వి.రవీంద్రనాధ్ ఠాగూర్, డాక్టర్ బి.కీర్తి, డాక్టర్ కె.పావన్, డాక్టర్ షేక్ జీనత్ పర్వానా, డాక్టర్ జె.ప్రియాంక, డాక్టర్ బి.కుసుమ, హెడ్ నర్స్ కళావతి, ఎంపిహెచ్‌ఈఓ ఈశ్వరయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటున్న భక్తులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. శనివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 25వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శనిత్రయోదశి సందర్భంగా శనివారం శనీశ్వరునికి రికార్డు స్థాయిలో సుమారు 500 అభిషేకాలు, రాహుకేతుదోష పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలిపారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ, నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆలయంలో పారదర్శక పరిపాలన అందించుటకు పలు సంస్కరణలను సూచించారు.

## చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా వి.అభిషేక్



కుప్పం, ఆగస్టు 17 ప్రభాతవార్త
చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా వి.అభిషేక్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇదివరకు చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన పులి శ్రీనివాసులు ఇటీవలే గుంటూరు నగర పాలక కమీషనరుగా బదిలీ అయ్యారు. ఈనేపథ్యంలో చిత్తూరు జిల్లాకు నూతన జెసిగా వి.అభిషేక్‌ను ప్రభుత్వం నియమించింది. ఈయన 2019 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. పాడేరు సబ్ కలెక్టర్‌గా తొలి పోస్టింగ్ అందుకున్నారు. ప్రస్తుతం చిత్తూరు జెసిగా నియమితులయ్యారు. సోమవారం ఈయన బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి.



## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో నూతన కోర్సులు

కుప్పం, ఆగస్టు 17 ప్రభాతవార్త

కుప్పంలోని డా॥ వైసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలు అదనపు కోర్సులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా॥ జగన్నాధరావు తెలిపారు. సాలిడ్ ఎడ్జ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎలక్ట్రికల్ క్యాడ్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బ్యాచ్‌కు 30మంది విద్యార్థులను తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే కళాశాలకు అవసరమైన అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, పరికరాలు, ప్రహరీగోడ, హాస్టల్ భవనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు.

## మహిళా సంఘాల సభ్యుల జీవనోపాధి వివరాలపై సర్వే

– కమిషనర్ శ్రీనివాసరావు



కుప్పం, ఆగస్టు 17 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 1059మహిళా స్వయం సహాయక సంఘాల కుటుంబాల జీవనోపాధులపై సర్వే నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన 10,13 వార్డుల్లో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల కుటుంబీకులు వారి పిల్లలు ఎవరైనా వ్యాపారాలు చేసుకునే ఆసక్తి ఉంటే వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఇందుకోసం నైబర్‌హుడ్ బిజినెస్ యూనిట్స్ మొబైల్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఆసక్తిగల వారు స్వయం ఉపాధి యూనిట్లు పెట్టుకునేందుకు ముందుకు వస్తే వారికి ప్రభుత్వం చిన్న,మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈసర్వేను ఈనెల 18వతేది వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

## రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద లైట్లు ఏర్పాటు

కుప్పం, ఆగస్టు 17 ప్రభాతవార్త



కుప్పం కొత్తపేటకు వెళ్లే మార్గంలో రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద చీకటి పడితే ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడేవారు. ఇది గుర్తించిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు చొరవ చూపి రైల్వే అండర్ బ్రిడ్జి లోపల విద్యుత్ లైట్లను ఏర్పాటుచేశారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ వంట మనిషిగా జయపాల్



**శ్రీరంగరాజపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త:** కొత్తపల్లిమిట్ట ఎస్సీ బాలుర వసతి గృహం వంట మనిషి జయపాల్ ఉత్తమ వంట మనిషిగా రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును వంట మనిషి జయపాల్‌కు అందజేశారు. కొత్తపల్లిమిట్ట ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు వంట మనిషి జయపాల్ ప్రభుత్వం నిర్దేశించిన మెను మేరకు నాణ్యమైన భోజనం చేసి పెట్టేవాడు. ఈ మేరకు సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు జయపాల్ ప్రతిభను గుర్తించి అవార్డుకు ప్రతిపాదించడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ వంట మనిషి జయపాల్‌కు ఉత్తమ వంట మనిషిగా అవార్డు అందజేశారు.

## కలకత్తా ఘటనపై వైద్యశాఖ సిబ్బంది నిరసన

గుడిపాల, ఆగస్టు 17 ప్రభాతవార్త:

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఆఘాయిత్యానికి వ్యతిరేకంగా మండల పరిధిలోని గుడిపాల, బొమ్మసముద్రం పిహెచ్‌సిల్లోని వైద్యులు, వైద్య సిబ్బంది శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఆఘాయిత్యం సమాజంలోని మానవీయ విలువలను మట్టి కలుపుతుందన్నారు. దీనికి కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరుగకుండా అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దారి సమస్య పరిష్కారానికి చర్యలు

**గుడిపాల, ఆగస్టు 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నంగమంగళం రైల్వే స్టేషన్ నుండి ప్రయాణీకులు జాతీయ రహదారి వరకు చేరుకోవడానికి అవసరమైన దారి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తహసిల్దారు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం జాతీయ రహదారి పనులు జరుగుతున్న నేపథ్యంలో రైల్వేస్టేషన్, జాతీయ రహదారి వరకు రహదారి సమస్య నెలకొనడంతో తహసిల్దారు చంద్రశేఖర్‌రెడ్డి శనివారం రైల్వేస్టేషన్ వద్దకు వెళ్ళి పరిశీలించారు. వీలైనంత త్వరగా దారి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆర్ఐ, విఆర్‌ఓలను తహసిల్దారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాసాయి, సర్వేయర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఎస్సైగా ధరణీదర్ బాధ్యతల స్వీకరణ



కాణిపాకం, ఆగస్టు 17 ప్రభాతవార్త:

కాణిపాకం పోలీస్‌స్టేషన్ ఎస్సైగా ధరణీధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న రామ్మోహన్ ఇటీవల జరిగిన ఎస్సైల బదిలీల్లో గుడిపాల ఎస్సైగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ట్రాన్స్‌కోలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ధరణీదర్‌ను నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## అరగొండ అపోలోలో రోబోటిక్ పద్ధతిలో కీళ్ళమార్పిడి శస్త్ర చికిత్సలు

తవణంపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త:



అరగొండ అపోలో ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో డిప్యూవెల్ రోబోటెక్ సిస్టం టెక్నాలజీతో మొట్టమొదటి సారిగా బుధవారం నలుగురికి కీళ్ళమారి ్పడి శస్త్ర చిక్సితలు విజయవంతంగా నిర్వహించినట్లు చెన్నై అపోలోకు చెందిన ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ విజయకిషోర్‌రెడ్డి, ఆస్పత్రి ఏఓ చంద్రశేఖర్‌రెడ్డిలు తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ కొంత కాలంగా అరగొండ అపోలో ఆస్పత్రిలో అధునాతన పద్దతుల్లో మోకాళ్ళ నొప్పులకు కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మొదటిసారిగా గ్రామీణ ప్రాంతంలోని అరగొండ అపోలో ఆస్పత్రిలో అపోలో ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డి ఆదేశాల మేరకు ఆధునిక పరికరాలతో చెన్నై అపోలోకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ విజయ్ కిషోర్‌రెడ్డి, డాక్టర్ కునాల్ పటేష్ బృందం మొట్టమొదటి సారిగా రోబోటెక్ పద్దతిలో బుధవారం నలుగురికి అతి తక్కువ ఖర్చుతో కీళ్ళమార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా అరగొండ వంటి గ్రామీణ ప్రాంతానికి ఇటువంటి అధునాతన టెక్నాలజీ పద్దతి అందుబాబులోకి రావడం వల్ల పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందని తెలిపారు.అలాగే మరికొన్ని గ్రామణ ప్రాంతాలకు విస్తరించే అవకాశమున్నట్లు విజయ్ కిషోర్‌రెడ్డి, ఏఓ చంద్రశేఖర్‌రెడ్డిలు తెలిపారు. ఈసమావేశంలో ఆస్పత్రి పీఆర్‌ఓ కమృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలు

చౌడేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త



మండలంలోని ఆలయాల్లో శ్రావణ శనివారం పూజలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. స్థానిక కమలాంజనేయస్వామి ఆలయంలో ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో ఆకుపూజ జరిగింది. రాజనాబండ ప్రసన్నఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి, నడుమూరు అభయాంజనేయస్వామి, తదితర ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

## ఇఒపిఆర్‌డి రాధాకృష్ణకు ఉత్తమ సేవా పురస్కారం

రామకుప్పం, ఆగస్టు 17 ప్రభాతవార్త



మండల పంచాయతీ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న రాధాకృష్ణ విధి నిర్వహణలో అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఆగస్టు 15న ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. శనివారం డిపిఒ లక్ష్మి చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తనకు అవార్డు లభించేందుకు సహకరి ంచిన మండల పరిషత్, పంచాయతీ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య విద్యార్థిని హత్యకు డాక్టర్ల నిరసన

శాంతిపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త



కోల్‌కత్తా నగరంలో వైద్య విద్యార్థిని హత్యను నిరశిస్తూ శనివారం శాంతిపురంలో ఐఎంఎ పిలుపు మేరకు వైద్యులు నిరసన తెలిపారు. ఈఘటనకు బాధ్యులైన దోషుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుతా ్వలు తగు చర్యలు తీసుకోవాలని మహిళా వైద్యులకు తగు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు శివకుమారి, ఉషారాణి, వంశీకృష్ణ, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## హత్యాచారం చేసిన నిందితుడిని ఉరితీయాలి



**సదుం, ఆగస్టు 17 ప్రభాతవార్త** కలకత్తాలో ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజిలో ట్రైనీ డాక్టర్‌ను అత్యాచారం చేసి చంపిన వాడిని బహిరంగంగా ఉరితీయాలని శనివారం సదుం మండలంలోని సదుం సీహెచ్‌సీ వైద్యాధికారి, చెరకువారిపల్లె పీహెచ్‌సీ వైద్యులు చరణ్‌లు డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ ఆసోషియేషన్ పిలుపుమేరకు సదుంలోని కమ్యూనిటీ వైద్యశాలలోను, చెరకువారిపల్లెలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను వైద్యులు,సిబ్బంది అత్యవసరం కాని సేవల విధులను బహిష్కరించారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రొంపిచెర్లలో వైద్యుల నిరసన

**రొంపిచెర్ల,ఆగస్టు17ప్రభాతవార్త** ఇటీవల కలకత్తాలోని మెడికల్ కళాశాలలో ట్రైనీ డాక్టరుపై అత్యాచారం జరిపి చంపివేసిన ఘటనకు సంబందించి రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు,సిబ్బంది శనివారం నల్లబ్యాడ్జిలు ధరించి విదులు బహిష్కరించారు. ఇండియన్ మెడికల్ ఆసోషియేషన్ పిలుపుమేరకు వారు నిరసన తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డినేష్‌కుమార్ నాయక్, వినయ్, ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## హత్యాచార ఘటనకు నిరసనగా విధుల బహిష్కరణ

భాకరాపేట,ఆగస్టు17ప్రభాతవార్త



కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి చంపిన ఘటనను నిరశిస్తూ చిన్నగొట్టిగల్లులోని కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యులు సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి శనివారం నిరశన తెలిపారు. అఖిల భారత వైద్యుల సమాఖ్య మరియు వైద్య ఆరోగ్య జేఏసీ పిలుపుమేరకు ఈ ఘటనను తాము అందరం ఖండిస్తున్నామన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీధర్,మురళీమోహన్, సుజిత, యమునా, సిబ్బంది దినేష్, భూలక్ష్మి,కమలమ్మ, అరుణ, వరలక్ష్మి, కృష్ణమూర్తి, శివ, అమరావతి, అనురాధ, ఏకేశ్వరరెడ్డి, నాగజ్యోతి తదితరులుపాల్గొన్నారు

## చదువే విద్యార్థుల భవిష్యత్ : ఎంఇఓ

పాకాల, ఆగస్టు 17, ప్రభాతవార్త



పాకాల ఎంఆర్‌సి కేంద్రంలో అంగన్‌వాడి కార్యకర్తలు, విద్యా సంక్షేమ కార్యదర్శులు, సిఆర్‌పిలతో జరిగిన సమావేశంలో ఎంఈఓ బాబ్జి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 10వతరగతి గానీ, ఇంటర్ గానీ ఫెయిల్ అయిన విద్యార్థులు ఇంటి దగ్గరే ఉండి ఓపెన్‌గా ఫీజ్ కట్టి పరీక్షలు రాసి సంబంధిత సర్టిఫికేట్స్ పొందవచ్చని ఆయన అన్నారు. ఈ విషయాన్ని గ్రామంలో ఉన్న విద్యార్థులకు తెలిపి వారి చేత పరీక్షలు రాయించాలని కోరారు. డిగ్రీ కోర్సులు కూడా చేయవచ్చని అన్నారు. వీటికి సంబంధించిన టెక్స్ బుక్స్ కూడా ప్రభుత్వం సరఫరా చేస్తుందని పేర్కొన్నారు. ఎంఈఓ 2 లింగయ్య మాట్లాడుతూ వీటిలో విద్యార్థులు కోరుకున్న సబ్జెక్ట్స్ ఉంటాయని, వాటిని మాత్రమే చదవవచ్చని అన్నారు. ఈ నెల 27వ తేది లోపల ఫీజులు కట్టించుకోవాలని కోరారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కృష్ణవేణి, సిఆర్‌పిలు శ్రీనివాసులు, ప్రకాష్ రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

## వైద్యవిద్యార్థిని హత్యాచారానికి ఉరే సరైన తీర్పు

పుంగనూరు,ఆగస్టు 17 ప్రభాతవార్త :



కోల్‌కత్తా వైద్య విద్యార్థినిని హత్యాచారం చేసిన వారిని ఉరితీయాలని,ఉరే సరైన తీర్పు అన్ని వైద్యవ ర్గాలు నిరసన ప్రకటించాయి.కోల్‌కత్త సంఘటన పట్ల పుంగనూరు ఏరియా వైద్యశాల సిబ్బంది, ముడిపా పనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శనివారం ఉదయం ఆందోళన నిర్వహించారు. అత ్యంత పాశవికంగా,దారుణంగా ఆమెను హత్యాచారం చేసిన సంఘటన యావత్ ప్రపంచం తలదించుకునేలా చేసిందని వారు ఆవేదన చెందారు. పురుషలోకానికి మహిళల పట్ల సభ్యత నేర్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని, మహిళలను కిరాతకంగా చంపు తున్న నేరగాళ్ళను జనం మద్యన ఉరితీసి చంపాలన్నారు. కార్యక్రమాలలో అధికారులు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## నిందితులను కఠినంగా శిక్షించాలి

కోట, ఆగస్టు 17 ప్రభాతవార్త



పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారాన్ని ఖండిస్తూ దేశ వ్యాప్తంగా నిరసనకు భారత వైద్యసంఘం (ఐఎంఎ) పిలుపునిచ్చింది. ఆ మేరకు శనివారం కోటలోని 30 పడకల ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూప మాట్లాడుతూ వైద్యురాలిని పైశాచికంగా హత్య చేసిన మృగాళ్లను వెంటనే శిక్షించాలని, మహిళా ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను నివారించాలంటే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వైద్యులు డిపి రావు, మునిశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, ప్రత్యూష, గీతామాధురి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## వైద్య విద్యార్థినిని హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

డాక్టర్ నిరసన

బాలాయపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త



కోల్‌కత్తాలో వైద్యురాలపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బిఎస్ఆర్ఎల్ఎన్ శాస్త్రి, డాక్టర్ లిఖిత సిబ్బంది నిరసన తెలిపారు. ప్లే కార్డులను చేత పట్టి ఆసుపత్రి ఎదురుగా నిందితులను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. ప్రాణం పోసే వైద్యులకు రక్షణ కల్పించాలని డాక్టర్లు డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విజబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత

– డిఎస్పీ రమణకుమార్



కోట, ఆగస్టు 17 ప్రభాతవార్త

పోలీసులు విధుల నిర్వహణలో విజబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తామని గూడూరు డిఎస్పీ రమణకుమార్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం కోట పోలీసుస్టేషన్‌ను డిఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పలు రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. పోలీసులు ఎవరు ఎక్కడెక్కడ ఏ డ్యూటీలో ఉన్నారని ఆయన సెంట్రీ బుక్‌ను పరిశీలించారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సమాజంలో పోలీసులు అంటే ప్రజలకు నమ్మకం, విశ్వాసం ఏర్పడాలంటే విధి నిర్వహణలో ప్రతి పోలీసు ఖచ్చితంగా యూనిఫాం ధరించాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన శక్తి, బ్లూ కోల్ట్ వాహనాలను స్టేషన్‌లో సిబ్బంది వినియోగించడం లేదని విలేఖరులు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ...ఆ వాహనాలను ఖచ్చితంగా విద్యార్థులకు కళాశాలకు రాకపోకలు సాగించే సమయంలో వినియోగించాలని సూచించారు. ఆయన వెంట ఎస్ఐ పవన్‌కుమార్ ఉన్నారు.

## మహోన్నత ఆశయంతో అన్న క్యాంటీన్లు

బిసి సెల్ ప్రధాన కార్యదర్శి తీగల సురేష్‌బాబు

కోట,ఆగస్టు 17 ప్రభాతవార్త

ఏ ఒకరూ ఆకలితో అలమటించకూడదన్న మహోన్నత లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు పునరుద్దరించామని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల సురేష్‌బాబు పేర్కొన్నారు.కోటలో ఆయన శనివారం విలేకర్లుతో మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలన్న లక్ష్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురుతర బాధ్యతగా భావిస్తున్నారని చెప్పారు.గత వైకాపా ప్రభుత్వం కక్షపూరితంగా అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల ఉసురు పోసుకుందన్నారు. అన్న ఎన్టీఆర్ తొలుత తిరుమలలో అన్నదాత ట్రస్ట్ ఏర్పాటు చేశారని,ప్రస్తుతం దాతల విరాళాపై వచ్చే వడ్డీతోనే లక్షలాది మంది ఉచితంగా అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. అదే క్రమంలో సీఎం చంద్రబాబునాయుడు అన్నవరం, సింహాచలం, విజవాడల అన్నదాత ట్రస్టులు ఏర్పాటు చేసిన విషయాన్ని సురేష్‌బాబు గుర్తు చేశారు. పేదలకు ప్రయోజనం చేకూర్చే ఇలాంటి కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా చూడాలన్నారు. జగన్ అన్న క్యాంటిన్లను మూసి వేసి చరిత్ర హీనుడుగా మిగిలారని విమర్శించారు.ఆయన వెంట ఎంపిటిసీ షంషద్దీన్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణం

బాలాయపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలోని సిద్దగుంటలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. అనంతరం స్వామి, అమ్మవార్ల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. దేవత మూర్తులను ప్రత్యేక పందిరిలో కొలువు తీర్చి స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవత మూర్తులను కొలువుదీర్చి స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్ల కళ్యాణాన్ని వీక్షించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## డాక్టర్‌ని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త



కలకత్తాలో డాక్టర్ పై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. కలకత్తాలో డాక్టర్ పై అఘాయిత్యానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి శిక్షంచాలని వెంకటగిరి పట్టణ పురవీధుల్లో డాక్టర్స్ బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే రామకృష్ణకు, డిప్యూటీ తహశీల్దార్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని తెలిపారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్తానని తెలిపారు. ఐఎంఏ సభ్యులు డాక్టర్ కె. సంజీవరాయుడు మాట్లాడుతూ డాక్టర్లకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన చెందారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కళాధర్, మధుసూధన్ రావు, సత్యనారాయణ, నవీన్ కుమార్, సుమన్, ఆంజనేయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు సుబ్రమణ్యం, పలువురు న్యాయవాదులు మద్దతు తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

సబ్ డిఎఫ్ఓ జ్ఞాన ప్రకాశం

వెంకటగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త



మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అటవీ శాఖ సభ్యులు జ్ఞాన ప్రకాశం తెలిపారు. ఎన్టీఆర్ కాలనీ నందు ఉన్న శ్రీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణం నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిస్తే అవి పెరిగే కొద్దీ జ్ఞాపకంగా ఉంటాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో అవసరమని చెప్పారు. అడవులను పరిరక్షించాల్సిన అవసరం కూడా ఉందని తెలిపారు. ఫారెస్ట్ రేంజర్ బి రాజేంద్ర ప్రసాద్, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేజే ప్రకృతి కుమార్ పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మోహన్ రావు, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించవల్సిన బాధ్యత ప్రతి భారతదేశ పౌరుడు మీద ఉన్నదని కేజే ప్రకృతి కుమార్ అన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్లు వితరణ

గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల హెడ్మాస్టర్‌కు రోటరీ క్లబ్ గూడూరు ఆధ్వర్యంలో మూడు కంప్యూటర్లను అందజేశారు. గూడూరు పట్టణంలోని జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న గూడూరు పట్టణానికి చెందిన చదలవాడ మురళీధర్ ఉద్యోగ రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డారు. ఆయన రోటరీ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. మురళీధర్ తాను చదువుకున్న పాఠశాలకు ఏమైనా చేయాలి అన్న తలంపుతో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని మూడు కంప్యూటర్లను అతని సొంత నిధులతో కొనుగోలు చేసి గూడూరు రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో జడ్పి పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ మునిగిరీష్ మాట్లాడుతూ ఎవరైనా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకున్న అనంతరం తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఎంతో కొంత సహకారం అందించడం స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు మల్లు విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని గమళ్లపాలెం ప్రాంతంలో ఉన్న ఓం శ్రీ సాయి రాం వృద్ధాశ్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన ఎస్ఎంసి ఎన్నికలు

చిల్లకూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఓడూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేపట్టగా విద్యార్థి తల్లిదండ్రులు కొంతమేర వరకే రావడం జరిగింది. దీంతో కోరం లేకపోవడంతో ఎన్నికలను వాయిదా వేయడం జరిగింది. అదే విధంగా రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి స్కూల్ వద్దకే వెళ్ళగా అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మహిళలను చూడకుండా అసభ్యకరంగా మాట్లాడడం అవమానపరచడం జరిగింది. దీంతో రెండు పార్టీల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. అక్కడ విధులు నిర్వహిస్తున్న గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ సిబ్బందితో కలిసి రంగ ప్రవేశం చేసి గొడవలు లేకుండా పంపించడం జరిగింది. దీంతో ఎన్నికలు వాయిదా వేయడం జరిగినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా పారిచర్ల వారిపాలెం గ్రామంలో కూడా ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎన్నికలు నిర్వహించగా తెలుగుదేశం ఎపార్టీ చెందిన ఎస్కే షకీలా ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా ఎన్. శ్రీనివాసులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు ప్రదీప్ నాయుడు, పెద్దాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మేఘనూరు వెంకట కృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి, సంధాని భాష

## జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ప్లస్‌కు కుర్చీలు వితరణ

**చిల్లకూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త** చిల్లకూరు మండలంలోని చింతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌కు పూర్వ విద్యార్థి, గూడూరు దంత వైద్యులు ఉలసా నారాయణ 15,000 విలేవ చేసే కుర్చీలను అందజేశారు. తాను చదివిన పాఠ శాల అభివృద్ధికి తోడ్పడగలనని పాఠశాల విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కుర్చీలను పూర్వ విద్యార్థికి ధన్యవాదాలు తెలిపారు.

## 20 నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు

గూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త

గూడూరు పట్టణ పరిధిలోని సచివాలయాల్లో ఈ నెల 20వ తేది నుంచి 24వ తేది వరకు ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులో బయోమెట్రిక్ అప్డేట్, కొత్తగా ఆధార్ కార్డును ఐదు సంవత్సరాలు పిల్లలకు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. 20వ తేది అశోక్ నగర్, జాండ్రవీధి, 21వ తేదీ నరసింగ రావుపేట, తూర్పు వీధి, 22వ తేది మాలవ్య నగర్ 3, వలయా నందపురం 1, 24వ తేది సాధుపేట 1, వలయానంద పురం 2 సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## మోటార్‌సైకిల్ బోల్తా : ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

**దొరవారిసత్రం ఆగస్టు 17 ప్రభాతవార్త ;** మండలంలోని తనయాలి సమీపంలో మోటార్‌సైకిల్ బోల్తాపడి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి.భూదూరు గ్రామానికి చెందిన రవిప్రకా ష్,చందులు మోటార్‌సైకిల్‌పై సూళ్ళూరుపేటకు వెళ్ళి పనులు పూర్తిచేసికొని తిరిగి స్వగ్రామమైన భూదూ రుకు వస్తుండగా తనయాలి సమీపంలోని మలుపు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదవశాత్తు మోటార్‌సైకిల్ అదుపుతప్పి బోల్తాపడింది.దీంతో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న రవిప్రకాష్,చందులు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు గుర్తించి క్షతగాత్రులను 108 సహాయంతో చికిత్సనిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దొరవారిసత్రం పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పక్కాగా ఇంటింటి కొళాయి సర్వే

**చిత్తూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పరిధిలో ఇంటింటి కొళాయి సర్వేను పక్కాగా చేపట్టి పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. టెలిఫోన్ కాలనీలో వార్డు అమినిటీ, అడ్మిన్ కార్యదర్శులు ఇంటింటికి వెళ్ళి నిర్వహిస్తున్న కొళాయి సర్వేను శనివారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీటిని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ రమణ, స్థానిక కార్పొరేటర్లు, వార్డు కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## 26 లోపు టీచర్లు స్వర్ణ నంది అవార్డుకు దరఖాస్తు చేసుకోండి



తిరుపతి హెల్త్, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఉపాధ్యాయ వృత్తికే కీర్తి తీసుకువచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 126వ జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు స్వర్ణ నంది అవార్డులను అందజేస్తున్నామని అందుకోసం టీచర్స్ 26వ తేదీలోగా అప్లై చేసుకోవాలని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సరోజమ్మ పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా ముందు సభ్యులు షేక్ ఖాదర్‌భాషా, తుంగ యోగేష్ బాబు, షామీర్, ప్రసాద్ రాజు తదితరులతో కలిసి సరోజమ్మ మాట్లాడుతూ రిటైర్మెంట్ తీసుకున్న లేదా ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎవరైనా ఈ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ నెల 26వ తేదీలోపు వాట్సాప్ నెంబర్ 6302908528కు పంపాలని కోరారు.

## 40 గ్రామాలు 60వేల మంది ఖాతాదారులకు సేవలు

బ్యాంక్ ఆఫ్ బరోడా ఎజిఎం



శ్రీకాళహస్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని వ్యాపారులు, సాధారణ ఖాతాదారులతో పాటు వ్యవసాయక ప్రధానమైన నియోజక వర్గంలోని చుట్టుపక్కల గ్రామాలకు బ్యాంక్ఆ ఫ్ బరోడా సేవలందిస్తుందని ఆ బ్యాంకు ఎజిఎం పి.అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీకాళహస్తిలోని బ్రాంచి నూతన భవనాలను ఆయన ప్రారంభిం చారు. అనతి కాలంలోనే శ్రీకాళహస్తి బ్రాంచి అద్భుతంగా ఖాతాదారులను ఆకట్టుకుందన్నారు. ఈ గొప్ప కేవలం తమ సిబ్బంది వల్లనే సాధ్యమైందన్నారు. శ్రీకాళహస్తిలోని బ్రాంచిలో మౌళిక సదుపాయాలు తక్కువగా ఉన్నాయనే అసంతృప్తి తమ దృష్టికి తెచ్చినపుడు వెంటనే రీజినల్ అధికారులు ఆధునీకరణకు అవకాశం కల్పించారని ఎజిఎం అమర్‌నాథ్‌రెడ్డి వివరించారు. భారత దేశంలో ఒరెండవ అ తిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఒక్క ఖాతాదారులకే కాకుండా మహిళా సంఘాలు, రైతులు, వ్యాపారస్తులు, నిరుద్యోగులకు రుణ సదుపాయాలతో పాటు డిపాజిట్ల సేకరణలో కూడా ప్రగతి సాధించిందన్నారు. ఇక్కడ నూతన భవనం నిర్మాణం తనకు ఎంతో సంతోషం కల్గించిందన్నారు. ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ రీజినల్ హెడ్ బి.ప్రసాద్, బ్రాంచ్ హెడ్ వి.నాగేశ్వరరెడ్డి, స్థానిక ఖాతాదారులు పాల్గొన్నారు.



## ఎస్టీకమిషన్ సభ్యుడు నాయక్‌కు స్వాగతం

తిరుపతి, ఆగస్ట్ 17ప్రభాతవార్త:

తిరుపతికి విచ్చేసిన జాతీయ ఎస్టీకమిషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్‌కు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

తొట్టంబేడు, ఆగస్టు 17 ప్రభాతవార్త



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు మరియు నూతన యాజన్యకమిటీ ఛైర్‌పర్సన్ ఎం.గురులక్ష్మి మరియు వైస్ ఛైర్మన్ ఎస్.బాలరాజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నైనారు రాధయ్య పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి మరియు పాఠశాలలో ఇంటర్‌మీడియట్ విద్య తెప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నూతన యాజమాన్య కమిటీ కో ఆప్షన్ సభ్యులు మరియు దాతగారైన జె.వెంకటరమణ నేతృత్వంలో గత విద్యా సంవత్సరం 2023-24లో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహక బహుమతులు అందించారు. మరియు 6వ తరగతి విద్యార్థికి సైకిల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలిశెట్టి చంద్రశేఖరయ్య, గునకల బాలకృష్ణ, మెరిమి బాలకృష్ణ, తంబరకొండయ్య, పోలిశెటిద్ద వేణు, ఉప్పరపల్లి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టైలర్ బ్రహ్మయ్య ఆచారికి ఆర్థికసాయం

శ్రీకాళహస్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న టైలర్ బ్రహ్మయ్య గుండె జబ్బుతో గత కొంత కాలంగా బాధపడుతున్న టైలర్ బ్రహ్మ ఆచారి కుటుంబ సభ్యులు సెవన్‌స్టార్ టైలర్స్ అధినేత, పట్టణ బిసి అధ్యక్షుడు పోలూరుశ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించిన ఎంఎల్ఏబొజ్జలసుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా స్విమ్స్ఆస్పత్రికి పంపడంతో పాటు టైలర్ బ్రహ్మయ్య ఆచారి ఆరోగ్యం మెరుగవుతున్న దృష్ట్యా దాతల ద్వారా సేకరించిన రూ.12,600లు వారికి అందించారు. దాతలు పట్టణ టిడిపి అధ్యక్షులు విజయకుమార్, పార్లమెంటు కోశాధికారి కంఠా రమేష్, తొట్టంబేడు బాల, మాజీ కౌన్సిలర్ కాళప్పరెడ్డి, టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్‌వెంకటరమణకుమార్‌రెడ్డి, విజయ్, టియం.మూర్తి, టైలర్స్ సంఘ నాయకులు మౌలాలి, రాంబత్తెయ్య, చెంగయ్య, రమేష్, మణి, యతిరాజులు, సురేష్, రాఘవులు, పాల్గొన్నారు.

## సచివాలయ సర్వేయర్‌కు ప్రశంసాపత్రం

తొట్టంబేడు, ఆగస్టు 17 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలంలో సచివాలయ సర్వేయర్‌గా పనిచేస్తున్న విజయ్‌లోకేష్ తన విధి నిర్వహణలో భాగంగా ఉత్తమంగా విధులు నిర్వహించినందుకు తిరుపతిలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ల చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందించి అభినందించారు. కార్యక్రమంలో పలువురు సచివాలయ సర్వేయర్లు పలువురు అభినందించడంతో పాటు సచివాలయ సర్వేయర్లు, తహశీల్దార్ మధుసూధనరావు అభినందించార

## చిట్టత్తూరులో శ్రీకృష్ణ సమేత ద్రౌపథి అమ్మవారి ఊరేగింపు

రామచంద్రాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త:



ఎన్.ఆర్.కమ్మపల్లిలో నిర్వహిస్తున్న మహాభారత ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీకృష్ణ సమేత ద్రౌపథి అమ్మవార్ల ఉత్సవమూర్తులను చిట్టత్తూరు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఇంటింట మహిళలు పూజలు నిర్వహించి, ద్రౌపథి అమ్మవారికి వడిమాలకట్టి మ్రొక్కులు తీర్చుకున్నారు. వేకువ జామున ప్రధాన అర్చకులు హరి ఆచారి బృందం గణాచార్యులు, భట్టాచార్యులతో కలసి కుంభమేళా మధ్య బావి నుండి శుద్ధి జలాలను సేకరించారు. శుద్ధి జలంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థంగా అందజేశారు.

## విద్యుత్‌శాఖ డిఈఈకి సత్కారం

.శ్రీకాళహస్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని చెన్నైరోడ్డులో వెలసి ఉన్న విద్యుత్‌శాఖ డిఈఈ సతీష్‌బాబు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ తుఫాన్ల సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం వంటి సమయాల్లో వెంటనే స్పందించి సిబ్బంది సహకారంతో ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడడంతో ప్రతిభ కనపరచిన ఆయన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేవాదాయశాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న విషయం విదితమే. ఈనేపథ్యంలో శనివారం డిఈఈ సతీష్‌బాబును ఎఈఈ కృష్ణయ్య, పలువురు విద్యుత్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రాంబాబునాయుడుకు సత్కారం

శ్రీకాళహస్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయ కులు రాంబాబునాయుడు విదేశీపర్యటనను ముగిం చుకుని శ్రీకాళహస్తికి తిరిగి వచ్చిన సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల్‌రవి, తెలుగు యువత పట్టణ ఉపాధ్యక్షుడు వంకాలయ సిద్దుల య్య, బిసి నాయకుడు మునిరాజయాదవ్, హరి పూలమాలతో సత్కరించి స్వాగతం పలికారు.

## 22న పట్టుబడిన వాహనం వేలం

తిరుపతిరూరల్, ఆగష్టు17 ప్రభాతవార్త:

వివిధ ఎక్సైజ్ నేరములు చేస్తూ పట్టుబడిన ద్విచక్ర వాహనాన్ని ఈనెల 22న ఉదయం 9గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ జి.భీమలింగ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో తిరుపతిరూరల్ సెబ్ స్టేషన్‌లో బహిరంగ వేలం వేయబడునని తెలిపారు. ఆసక్తికలగినవాళ్ళు ముత్యాలరెడ్డిపల్లి కూడలి సమీపంలో వున్న తిరుపతిరూరల్ సెబ్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

## ఛాయాపురంలో శనిత్రయోదశి పూజలు

రామచంద్రాపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త:



రాయలచెరువుపేట సమీపంలోని ఛాయాపురంలో వెలసియున్న శనైశ్చర స్వామి వారి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజలకు పరిసర మండలాలను భక్తులు పోటెత్తారు. ఈ పూజలకు ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రమణ్యశర్మ స్వామివారికి తైలాభిషేకం నిర్వహిం చారు. అనంతరం వివిధ రకాల పుష్పాలు, నూతన వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. శని నివారణకు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆలయంలో వెలసియున్న నవగ్రహాలకు శాంతి పూజలు నిర్వహించారు. గోపూజ నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.

## వైభవంగా మహా చండీ యాగం

వడమాలపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:



మండలంలోని ఎస్‌వీ పురం సీతారామస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కుంభాభిషేక ఉత్సవాల్లో శనివారం చండీ యాగం వైభవంగా నిర్వహించారు. వేదపారాయణం, నక్షత్ర, సుదర్శన, లక్ష్మియాగం, మంత్ర పుష్పం, యంత్ర ప్రతిష్ట, విశేష హోమం, లలి తా సహస్రనామార్చన నిర్వహించారు. ఆదివారం ఉద యం మహా కుంభాభిషేకం, సాయంత్రం సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం

వడమాలపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:



అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి గ్రామోత్సవం, ఊంజల్‌సేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ దారులతో ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని సర్వభరణాలు, పూలమాలలతో ఊయలలో అలంకరించి వేదమంత్రాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ శ్రీవారి ఊంజల్‌సేవ నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన పద్మావతీ ఆండాల్ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు నారికేల, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయానికి చేరుకున్న స్వామివారికి మంగళ హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ అధికారి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలి

బుచ్చినాయుడు కండ్రిగ, ఆగస్టు 17 ప్రభాతవార్త:

బుచ్చినాయుడు కండ్రిగ మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ ఐ.సుబ్రహ్మణ్యంను శనివారం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్‌నాయుడు, నాయకులు మర్యాదపూర్వకంగా పూలబొకేతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొని ఉన్న భూ సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు న్యాయం చేయాలని తహసీల్దార్‌ను దేశం నాయకులు కోరారు. మండల అభివృద్ధికి మా పార్టీ తరపున నాయకులు, కార్యకర్తలు పూర్తిగా సహకరిస్తామని తెలియజేశారు. సకాలంలో సిబ్బంది కార్యాలయం చేరుకుని విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేయబోతున్న పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రమేష్‌బాబు, పెంచలయ్య, వీరస్వామి, బాషా, భూపయ్య, చెంచురామనాయుడు, వెంకటేశ్వరులు, సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత మునెయ్య మృతి పార్టీకి తీరని లోటు

\- బొజ్జల సుధీర్‌రెడ్డి

రేణిగుంట, ఆగస్టు 17 ప్రభాతవార్త:

టీడీపీ సీనియర్ నేత నగరి మునెయ్య(దొడ్ల మిట్ట మునయ్య) మృతి పార్టీకి తీరని లోటని, ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికిపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ ఎమ్మెల్యే కార్యాలయం ఒకప్రకటన విడుదల చేసింది. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ దొడ్లమిట్టకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ మంత్రి దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి, రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, టీడీపీ జిల్లా నాయకులు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, మునస్వామినాయుడు, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్‌నేతలు పుష్పనాథం, బుజ్జినాయుడు, జగదీష్, జీకే మునీర్, అఫ్రోజ్, నెల్లూరు సుబ్రహ్మణ్యం, కొరియర్ రవి, మాజీ రేణిగుంట సర్పంచ్ జ్యోతి నారాయణ, కన్నన్‌రెడ్డి, రేణిగుంట పట్టణ యువనేత ఎంజీ రెడ్డి, తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

## సీఆర్సీని సందర్శించిన ప్లానింగ్ కో-ఆర్డినేటర్

విజయపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన విజయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సీఆర్సీ సమావేశాన్ని జిల్లా ఎంఐఎస్ ప్లానింగ్ కో-ఆర్డినేటర్ జయప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో హరిప్రసాద్‌వర్మ, సీఆర్సీ ప్రధానోపాధ్యాయురాలు శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమసేవలకు పిఆర్‌ఓ మధుసూదన్‌కు ప్రశంస

తిరుపతిటౌన్, ఆగస్ట్ 17ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్‌పిడిసిఎల్) కార్పొరేట్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి తోట మధుసూదన్ విధుల నిర్వహణలో ఉత్తమసేవలందిస్తున్నందుకు ప్రశంసాపత్రం లభించింది. స్వాతంత్ర్యదినోత్సవాన మధుకు సంస్థ సిఎండి కె.సంతోషరావు ప్రశంసాపత్రం, జ్ఞాపికను ప్రదానం చేశారు. ఆటు వినియోగదారులు, ప్రజలతో ఇటు సంస్థ అధికారులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేయడం, అవసరమైన సూచనలు చేస్తూ సంస్థ పురోభివృద్ధికి సహకరిస్తున్నారు. ప్రశంసాపత్రం అందుకున్న పిఆర్‌ఓ మధుసూదన్‌ను పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తిరుపతిలో ఆధ్యాత్మికతతో నగరసంకీర్తనలు

తిరుపతిటౌన్, ఆగస్ట్ 17ప్రభాతవార్త:



ఆధ్యాత్మికనగరం తిరుపతిలో రాయలసీమ రంగస్థలి ప్రతి శనివారం ఉదయం నిర్వహించే నగర సంకీర్తన భక్తుల్లోనూఆధ్యాత్మిక భావం పెంపొందించేలా ఉందని రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శనివారం వేకువజామున నగరసంకీర్తనలో భాగంగా గోవిందరాజస్వామి ఆలయ మాఢవీధుల్లో రంగస్థలి కళాకారులు గుండాల గోపీనాథరెడ్డి, సుశీల, మునికుమారి, పద్మావతి, కల్పన, ఉషారాణి, పార్వతి, ధనలక్ష్మి, నిర్మలవాసురెడ్డి, మునినాథరెడ్డి, శాంభోలు హరినాథ్, పొన్నాల జేజిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, వాసు, సాయిరెడ్డి తదితరులు కళాకారులతో కలసి నుదుటిన నామం ధరించి భక్తితో భజనలతో నగరంలో గోవింద నామ సంకీర్తనలు హోరెత్తాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందించారు.

## నేడు శ్రావణలక్ష్మి జీ తెలుగుమెగా ఈవెంట్

తిరుపతిటౌన్, ఆగస్ట్ 17ప్రభాతవార్త:

శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగుమెగా ఈవెంట్ శ్రావణలక్ష్మి నేటి మధ్యాహ్నం 12గంటలకు ప్రసారమవుతుందని ప్రతినిధి ప్రసాద్‌గుప్త తెలిపారు. వారంవారం సరికొత్తసినిమాలతో అలరించిన జీ తెలుగు ఈ వారం సూపర్‌హిట్ సినిమా ప్రేమలుని ప్రీమియర్‌గా అందిస్తోందన్నారు. ఆదివారం సాయంత్రం 5.30గంటలకు జీ తెలుగులో ప్రేక్షకులు వీక్షించి సంతోషపడాలన్నారు. అభిమానతారలు సందడి చేసిన శ్రావణలక్ష్మి మెగా ఈవెంట్ హృదయాన్ని హత్తుకుంటుందన్నారు. ఆరంభం నుండి అంతులేని వినోదం అందిస్తుందన్నారు.

## ఉపరాష్ట్రపతి దన్కర్‌కు సాదర స్వాగతం



తిరుపతి, ఆగస్ట్ 17ప్రభాతవార్త:

నెల్లూరుజిల్లాలో కార్యక్రమంలో పాల్గొనేందుకు విమానాశ్రయం విచ్చేసిన దేశ ఉపరాష్ట్రపతి జగదీప్‌దన్కర్‌కు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సాదర స్వాగతం పలికారు. భద్రత విధులను పర్యవేక్షించారు.

## డాక్టర్‌ను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజా సంఘాల డిమాండ్

**తిరుపతి హెల్త్, ఆగస్టు 17, ప్రభాతవార్త** పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తా నగరంలో ఆర్‌జికర్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి అమానుషంగా హత్య చేసిన దుర్మార్గులను తక్షణమే అందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధాకృష్ణ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మహిళా సమాఖ్య నగర కార్యదర్శి ఎన్. మంజుల డిమాండ్ చేశారు. తిరుపతి రుయా ఆసుపత్రి వద్ద జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత్వం కోల్పోయే పద్ధతులలో కోల్‌కత్తాలో జరిగిన అత్యాచార ఘటన కనిపిస్తుందని ఇది సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని వారు ఆవేదన చెందారు. ఎందరో అనారోగ్యాలకి ఆరోగ్యం అందిస్తూ కొత్త జీవితాన్ని ప్రసాదించే డాక్టర్ అమ్మను అదే హాస్పిటల్లో రెస్ట్ తీసుకుంటున్న డాక్టర్ పై అత్యాచారం చేసి అత్యంత దారుణంగా హత్య చేసిన కిరాతక మానవ మృగాలను నడిరోడ్డుపై ప్రజలందరూ చూస్తుండగా డాక్టర్ అమ్మ ప్రైవేటు పార్ట్స్ ఎలాగైతే ఛిద్రం చేసారో అలాగే ఆ దుర్మార్గుల మర్మంగాలను కూడా కోసి కాళ్లు చేతులు విరి చేసి సమాజంలో వదిలేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో సి. రత్నమ్మ, మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు యూనియన్ జిల్లా కార్యదర్శి పి. మహేంద్ర సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నల్లబ్యాడ్జీలతో వైద్యాధికారుల నిరసన



నారాయణవనం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

కలకత్తాలో ఈనెల 9వ తేది జూనియర్ డాక్టర్ జరిగిన హత్యాచారంను ఖండిస్తూ శనివారం ఉదయం స్థానిక వైద్యాధికారులు శాంతియుతంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కలకత్తాలో శాంతియుతంగా నిర్వహిస్తున్న వారిపి దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. జూని ౕర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారంకు సంబ ఓధించి దోషులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకో వాలన్నారు. ఈ నిరసనలో డాక్టర్లు దర్శిత్‌రాజ్, రాగసుధ, సిబ్బంది సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ వేంకటేశ్వరుని ఊంజలసేవ



నారాయణవనం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని, స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, సిబ్బంది కైలాసం, అర్చకులు పాల్గొన్నారు.

## ముగిసిన వీరభద్రుని బ్రహ్మోత్సవాలు

నారాయణవనం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీ పరిధి చిత్రాంగికోటవీధి సముదాయం మార్గంలో వెలసిన టిటిడి అనుబంధ ఆలయం భద్రకాళీ సమేత కల్యాణ వీరభద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి శనివారం సాయంత్రం ధ్వజ అవరోహణంతో ముగిసింది. అంతకుముందు ఉదయం స్వామి అమ్మవారికి వీరఖడ్గం స్నానం చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, పూజారి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## భారత ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికిన పినిరాయులు

తిరుపతి విద్య, ఆగస్టు 17, ప్రభాతవార్త

రేణిగుంట విమానాశ్రయానికి 9.35 గంటలకు చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధనకర్ దంపతులకు డాక్టర్ పిసి రాయులు మెంబర్ ఆఫ్ ఎయిర్పోర్ట్ అథారిటీస్, దిశ మైనారిటీ ఆఫ్ ఆర్డి, పిఆర్ అండ్ ఛైర్మన్ కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ స్వాగతం పలికారు. భారత ఉపరాష్ట్రపతి నెల్లూ రు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్, స్కిల్ డెవ లప్మెంట్ కేంద్రం, స్వర్ణ భారత ట్రస్ట్ 23వ వార్షికోత్స వంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు ఉదయం 9.58 గంటలకు హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్లారు. రాష్ట్ర మంత్రిఆనంరామనారాయణరెడ్డి భారత ఉపరాష్ట్రపతి వెంట హెలికాప్టర్‌లో బయల్దేరి నెల్లూరుకు వెళ్లారు.

## సంస్కృత వర్సిటీలో యాంటీ ర్యాగింగ్ అవేర్నస్ మహోత్సవం



తిరుపతి విద్య, ఆగస్టు 17, ప్రభాతవార్త

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ సెల్ ఆధ్వర్యంలో 2024 ఆగస్టు 12 నుండి 18 వరకు యాంటీ ర్యాగింగ్ మహోత్సవ్ 2024ను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా విభిన్న కార్యక్రమాలను ర్యాగింగ్ అనే భూతాన్ని తరిమి కొట్టడం కొరకు విద్యార్థుల్లో అవేర్నెస్ కలిగించడం కొరకు విశ్వవిద్యాలయం యాంటీ ర్యాగింగ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో ప్రత్యేకించి ర్యాగింగ్ నివారణ నినాదాలు, వ్యాస రచన, పోస్టర్ తయారీ, లోగో తదితర రూపకల్పన వంటి వివిధ పోటీలను విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరికీ నిర్వహించారు. తోటి విద్యార్థులతో సోదర సోదరీ భావనతో ముందుకు వెళ్లే విధంగా ఉండాలని, ర్యాగింగ్ ద్వారా ఒకవేళ ఏమైనా కేసెస్ నమోదు అయినట్లయితే వారి యొక్క బంగారు జీవితం నాశనం అవుతుందని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడకూడదని ర్యాగింగ్ సెల్ ద్వారా విద్యార్థులందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ర్యాగింగ్ నోడల్ అధికారి డాక్టర్ డి. జ్యోతి, సభ్యులు సెక్రటరీ డాక్టర్ మేరీ సుజాత పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమాలకు పరిశీలకులుగా, న్యాయనిర్ణేతలుగా ఎస్‌సి సెల్ లైజన్ ఆఫీసర్ డా.జె. బలి చక్రవర్తి, మహిళా ఛాత్రావాస అధ్యక్షురాలు డా. పరమిత పాండా డా.ఆర్. లక్ష్మీనారాయణ, డా. కెసిఎస్ లోకేశ్వర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.



## లింగ సమానత్వంతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యం

డాక్టర్ ఇ. కోనప్రభ

తిరుపతి విద్య, ఆగస్టు 17, ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ ఇ. కోనప్రభ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ధృతి సెమినార్ హాల్‌లో విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగం మొదటి సంవత్సరం విద్యార్థినులకు శనివారం లింగ వివక్షత పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇ. కోనప్రభ మాట్లాడుతూ లింగ సమానత్వంతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఆధునిక నాగరికత కారణంగా సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నప్పటికి, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నప్పటికి స్త్రీ, పురుషుల మధ్య ఉన్న లింగ అసమానతలు మాత్రం అంతరించటం లేదని అన్నారు. తరతరాలుగా సమాజంలో పాతుకుపోయిన లింగ వివక్షత కారణంగా బాలికలు, మహిళలపై రోజు రోజుకి హింస పెరిగిపోతూ ఉండడం బాధాకరమని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, నివారణ, నిషేధ చట్టం 2013 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర ప్రొఫెషనల్ అసిస్టెంట్ డాక్టర్ ఎం. సుచరిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో పచ్చదనం - పరిశుభ్రత



తిరుపతి విద్య, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి నెలలో ప్రతి మూడవ శనివారం నిర్వహించ తలపెట్టిన పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని ఎస్వీయూలో శనివారం నఉండి పున: ప్రారంభిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయు డు తెలిపారు. వారు ఎస్వీయూలోని వివిధ ప్రాంతాలను, శాఖలను, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఎంసిఏ, ఓఆర్ఐ భవనాల వద్ద విద్యార్థులు, అధ్యాపకులు నిర్వహిస్తున్న పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు. ప్రాంగణంలో ఎలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలున్నా వాటిని సమీకరించి తక్షణమే రీసైక్లింగ్ యూనిట్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల క్యాంపస్‌లో పరిశుభ్ర వాతారణం ఏర్పడుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విశ్వవిద్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే ప్రణాళికలు తయారు చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పిసి వెంకటేశ్వర్లు, ఆచార్య భాస్కర్ రెడ్డి, డా. వివేక్, డా. రాంబాబు, డా. విజయ్ కుమార్, డా. రాజశేఖర్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతిభకు ప్రశంసా పురస్కారం

చంద్రగిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త:

విధి నిర్వాహణలో తన పనితీరు ద్వారా ప్రశంలందుకున్న వి.టి.చందనకు అభినందనలు లభిస్తున్నాయి. స్థానిక ఎస్సీ వెల్ఫేర్ జూనియర్ కళాశాల బాలికల వసతి గృహం హెచ్‌డబ్ల్యూఓ చందన ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ చేతుల మీదుగా చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, తిరుపతి ఎంఎల్ఏ ఏ.శ్రీనివాసులు, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌డబ్ల్యూఓ చెన్నయ్య, ఏఎస్‌డబ్ల్యు శ్యామ్‌సుందర్ రావు, సహచర హెచ్‌డబ్ల్యూఓలు పహమదున్నీసా, శాంతకుమారి, మాలతి, మల్లికార్జున్, వనజ, హిమబింధు, తులసి చందన, బాబు, ఆమెను అభినందించారు.



## స్పీకర్ అయ్యన్నపాత్రుడును కలిసిన బడి సుధాయాదవ్

తిరుపతిరూరల్, ఆగష్టు17 ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని పుదిపట్ల సుధాయాదవ్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. శనివారం ఎస్వీ జూపార్క్ సందర్శనకు విచ్చేసిన స్పీకర్‌ను బడి సుధా దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ప్రతిపక్షంలో అయ్యన్నపాత్రుడు చేసిన పోరాటలను గుర్తు చేసారు. సభాపతిగా హుందా వ్యవహరిస్తున్నారని కొనియా డారు. అయ్యన్నపాత్రుడు సేవలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడ తాయని

**CHANGE OF NAME**

I,(old Name) **G.CLARA** R/o D/No.19-12-426, Bairagipatteda, Tirupati-517501, Tirupati Dist. A.P. Have changed my name as **AKKALA SUGUNA** (New Name) W/o A/Ramesh

# ప్రజా వ్యతిరేక సెక్షన్లను తొలగించాలి




తిరుపతి రవాణా, ఆగస్టు 17 ప్రభాతవార్త : రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రవేశపెట్టిన కొత్త చట్టాలు ఉపసంహరిస్తూ అందులో ప్రజా వ్యతిరేక సెక్షన్లను తొలగించాలని న్యాయవాదుల సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లీగల్ సెల్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, బిసి న్యాయవాద సంఘం, ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఏ ప్రజా వ్యతిరేక కొత్త చట్టాలు రద్దు చేయాలని కోరుతూ శనివారం యూత్ హాస్టల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యదర్శి వై. షణ్ముగం యాదవ్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి పత్తికొండ మురళి, కాంగ్రెస్ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి. రవి, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ బొకం రమేష్, బీసీ న్యాయవాది సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం యాదవ్‌లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నేర చట్టాలు ప్రజల హక్కులు హరించే విధంగా ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త నేర చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను సత్వర న్యాయం జరుగుతుందనుకున్నామన్నారు. కానీ కొత్త చట్టాల కంటే బ్రిటిష్ కాలం నాటి చట్టాలతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 24 విజయవాడలో కొత్త చట్టాలను రద్దు చేసే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని, ఈ చట్టాలపై అన్ని ప్రజా సంఘాలతో తిరుపతిలో సెమినార్ ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మన్న, గొంది హరినాద్ నాయుడు, గిరి, నేతాజీ, భాను, వెంకట్, అజయ్, అమరేశ్వరి పాల్గొన్నారు.

# మెడికో విద్యార్థిపై జరిగిన హత్యాచారాన్ని ఖండించండి



తిరుపతి హెల్త్, ఆగస్టు 17 ప్రభాతవార్త : కోల్‌కత్తలోని ఆర్‌జికెర్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికో విద్యార్థి హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలమైంది. ఈ సందర్భంగా ఎస్వి వైద్య కళాశాల రుయా ఆసుపత్రి ప్రాంగణంలో, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, ఎస్‌వి వైద్య కళాశాల ల్యాబ్ టెక్నీషియన్ పారా మెడికల్ విద్యార్థులు, తిరుపతి ల్యాబ్ టెక్నీషియన్ పారా మెడికల్ అసోసియేషన్, తిరుపతి ఎస్‌వి వైద్య కళాశాల వైద్య విద్యార్థుల నిరసనకు సంఘీభావం తెలిపారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏటుకూరి గిరిబాబు ఆధ్వర్యంలో శాంతియుతమైన ర్యాలీ నిర్వహించి రుయా ఆసుపత్రి ప్రాంగణంలో వైద్య విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ గతంలోని ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్య విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఒక్కతాటిపైకి వచ్చి విధులు, వైద్య సిబ్బంది, ఒక్కతాటిపైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలు దిగడం ఇటీవలి కాలంలో ఇదే ప్రథమం అన్నారు. ఇటువంటి ఘోరాలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకోవాలి, ఆసుపత్రులలో పనిచేసే సిబ్బందికి రక్షణ కల్పించేలా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి వైద్య కళాశాల వైద్య సిబ్బంది, ఏపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, జనరల్ సెక్రటరీ కెసి సుబ్రమణ్యం, ప్రెసిడెంట్ వీరకిరణ్, ట్రెజరర్ బాలసుబ్రమణ్యం, యూనియన్ సభ్యులు, ఎస్‌వి వైద్య కళాశాల వైద్య విద్యార్థులు, ఐఎంఏ ప్రతినిధులు, పారా మెడికల్ సిబ్బంది, పారా మెడికల్ విద్యార్థులు, ప్రైవేట్ సంస్థల ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై నిందితులను ఉరితీయాలి

**కోటలో వైద్యులు నిరసన ర్యాలీ**




కోట, ఆగస్టు 17 ప్రభాతవార్త : కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనను నిరసిస్తూ కోటలో శనివారం సాయంత్రం ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు భారీ ర్యాలీ నిరసన ప్రదర్శన చేపట్టారు. నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి విగ్రహం నుంచి గాంధిబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉయ్యాల రామకృష్ణా మాట్లాడుతూ దేశంలో వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. నిందితులకు ఉరిశిక్షను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండు చేశారు, ఈ నిరశనలో డాక్టర్లు, శ్రీకాంత్ రెడ్డి, సుందరరావు, లక్ష్మీనారాయణ, దీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి 1.45 కోట్లు ఆదాయం



కాణిపాకం, ఆగస్టు 17 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 1.45 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. శనివారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఈఓ కె.వాణి ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 23 రోజులకు గాను హుండీల ద్వారా 1,44,80, 588 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 17 గ్రాముల బంగారు, 810 గ్రాముల గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 16,741 రూపాయలు ఆదాయంగా వచ్చింది. నిత్యాన్నదాన హుండీ ద్వారా 32,097 రూపాయలు ఆదాయంగా లభించింది. దీనితో పాటు 645 అమెరికా డాలర్లు, 1 మలేసియా రింగిట్స్, 50 ఆస్ట్రేలియా డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు, 20 యూరో కరెన్సీ, 95 యూఏఈ దినార్స్, 5 ఇంగ్లాండ్ ఫౌండ్స్ ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, ధనుంజయ సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, బాలరంగస్వామి, మల్లిఖార్జున, హుండీ ఇన్స్‌పెక్టర్ సుబ్రమణ్యంనాయుడు, కాణిపాకం ఎస్‌బిఐ బ్యాంకు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## కుప్పం ఏరియా ఆస్పత్రి వైద్యుల నిరసన



కుప్పం, ఆగస్టు 17 ప్రభాతవార్త :కోల్‌కత్తా నగరంలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం ఆపై హత్యను ఖండిస్తూ శనివారం కుప్పం ఏరియా ఆస్పత్రిలో వైద్యులు నిరసన తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఈ దారుణఘటనను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య విద్యార్థినిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించేలా వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సమాజంలో మహిళా వైద్యులకు భద్రత కల్పించాలని ఇందుకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు శివప్రకాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సుందరీకరణకు చర్యలు

**- ఉద్యానశాఖ అధికారులకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం**



చిత్తూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త: కలెక్టరేట్‌లో సుందరీకరణ చర్యలు చేపట్టి కలెక్టరేట్ పరిసరాలను సందరంగా మార్చాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం కలెక్టరేట్ ఆవరణను పరిశీలించారు. కలెక్టరేట్‌లోని వివేకానందభవన్, జ్యోతిరావ్‌పూలే భవన్, అంబేద్కర్ భవన్‌ల చుట్టూ వన్న విశాలమైన ప్రదేశంలోని పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించి దాని స్థానంలో సుందరీకరణ పనులు చేపట్టి పూర్తి చేయాలని ఉద్యానవనశాఖ డిప్యుటీ డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డిని ఆదేశించారు. కలెక్టరేట్ పరిసరాల్లో పచ్చదనం పెంపుకు అవసరమైన చర్యలు సత్వరం చేపట్టి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఆలయంలో వినాయకుడి విగ్రహం.. హుండీనగదు చోరీ

రామకుప్పం, ఆగస్టు 17 ప్రభాతవార్త : మండలంలోని సింగసముద్రం గ్రామంలో ఉన్న శ్రీ తిమ్మరాయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న వినాయక స్వామి విగ్రహం, హుండీలో ఉన్న నగదును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ంలో ప్రవేశించి సుమారు లక్ష రూపాయల విలువ చేసే వినాయకుడి విగ్రహం, ఆలయంలో ఉన్న హుండీని పగలగొట్టి అందులో ఉన్న సుమారు ఇరవై వేల రూపాయలు పట్టుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ఇన్స్‌పెక్టర్ల బదిలీలు

చిత్తూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త: జిల్లాలో పలువురు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు బదిలీ అయ్యారు. చిత్తూరు జిల్లా సోషల్ మీడియా సైబర్ సెల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టి.శ్రీధర్‌కు ఇది వరకు కేటాయించిన పోస్టింగ్‌ను రద్దు చేశారు. విఆర్‌లో వున్న ఇన్స్‌పెక్టర్ విశ్వనాధరెడ్డి అన్నమయ్య జిల్లా రాయచోటి ట్రాఫిక్ అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు. అలాగే చిత్తూరు విఆర్‌లో వున్న ఇన్స్‌పెక్టర్ రవిశంకర్‌రెడ్డి అన్నమయ్య జిల్లా దిశా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు. చిత్తూరు డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్‌గావున్న మద్దయ్యఅచ్చారి అన్నమయ్యజిల్లా ఎస్‌బి-2 ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు.

## వీధి కుక్కల దాడిలో లేగదూడ మృతి



పాలసముద్రం, ఆగస్టు 17 ప్రభాతవార్త: మండలంలోని వనదుర్గాపురం పంచాయతీ చలమరాజుల ఇండ్లు గ్రామంలో శుక్రవారం రాత్రి కుక్కలు చేసిన దాడిలో ఓ లేగదూడ మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు ఎం.వరదరాజులు యధావిధిగా శుక్రవారం రాత్రి తన లేగదూడను ఆవుల కొట్టంలో కట్టివేసి ఇంటికి వెళ్ళి నిద్రపోయాడు. తెల్లవారుజాము దూడను విప్పుకుని వెళ్ళడానికి వచ్చిన రైతు ఎం.వరదరాజులుకు లేగ దూడపై కుక్కలు దాడి చేసి దూడ శరీరంను కొరుకుతుండటంతో ఆగ్రహంతో కుక్కలను అక్కడి నుండి తరమివేశాడు. అయితే అప్పటికే లేగదూడ ప్రాణాలు గాలిలో కలసిపోయాయి. తన దూడపై కుక్కలు దాడి చేసి చంపడంతో తాను 30 వేల రూపాయలు నష్టపోయానని రైతు కన్నీటిపర్యంతం అయ్యాడు. గ్రామంలో కుక్కల స్వైర విహారంను గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఇప్పటి వరకు ఎలాంటిఇ చర్యలు తీసుకోక పోవడంపై ఆరోపణలు మిన్నంటుతున్నాయి. గతంలో కుక్కల దాడితో జింకలు, ఆవులు, మేకలు, కోళ్ళు మృతి చెందిన సంఘటన గ్రామంలో వున్నప్పటికీ కుక్కలను అదుపు చేయడానికి పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## విద్యుత్ తీగలు పడి చెరకు తోట దగ్ధం



కేవీబీ పురం, ఆగస్టు 17 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలోని రాయపాడు గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి జనార్ధన్ సొంత పొలమైన రెండున్నర ఎకరాలు చెరకు తోటలో విద్యుత్ వైర్లు తెగి పడడంతో చెరకు తోట దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న దాసరి ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేసినా వారు స్పందించకపోవడంతో గ్రామస్తులను పొలం దగ్గరికి తీసుకుని వెళ్లి పంటలను ఆపేందుకు ప్రయత్నించినా ఏ మాత్రం వీలుకాకపోవడంతో చేతికొచ్చిన పంట అగ్గిపాలైందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సిద్ధమవుతున్న పుష్కరిణి



తిరుమల, ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి: వేలపుణ్య తీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణి మరమ్మతులు, శుద్దిచేసే పనులు వేగంగా సాగుతున్నాయి. గత మూడువారాలుగా పుష్కరిణిని పూర్తిగా మూసివేసిన టిటిడి ఇంజనీరింగ్ అధికారులు వివిధ రకాల మరమ్మతుపనులు చేస్తున్నారు. మరో వారం రోజులకు ఈ పనులు పూర్తయి భక్తులకు అందూ బాటులోకి రానుంది. బ్రహ్మోత్స వాలకు ముందుగానే తిరుమల లోని పవిత్ర పుష్కరిణిని మరమ్మతులు మొదలుపెట్టడం పరిపాటి.

## కోల్‌కతా సంఘటనపై వైద్యులు నిరసన

**ఏరియా ఆస్పత్రిలో ఆగిన ఓపి సేవలు**



శ్రీకాళహస్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త : కోల్‌కత్తాలోని ఆర్‌జికర్ ఆస్పత్రిలో జూనియర్ మహిళా డాక్టర్‌పై జరిగిన అత్యాచారం చేసి హత్యచేసిన సంఘటనపై ఐఎంఏ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఓపి సేవలు నిలిపివేసినిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆస్పత్రి వైద్యులు, మెడికల్ కళాశాల పిజివైద్యులు, స్టాఫ్‌నర్సులు, సిబ్బంది ప్లేకార్డులు చేతపట్టుకుని నిరసన తెలిపారు. సూపరింటెండెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని కోల్‌కతాలో ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటన్నారు. ప్రాణాలు కాపాడే వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్యచేయడం దారుణమని ఈసంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కాపాడే వైద్యులకు రక్షణ లేకుండా పోతోందని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో రాత్రివేళల్లో విధులు నిర్వహించే వైద్యులు, మహిళా నర్సులకు రక్షణలేదని అత్యవసర సమయాల్లో సేవలందించే వైద్యులపైనే కొందరు అటెండర్లు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆస్పత్రి వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏరియా ఆస్పత్రి ఆవరణలో పోలీస్‌అవుట్‌పోస్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మృతిచెందిన మహిళా వైద్యురాలి మృతికి మౌనం పాటించారు. ఓపి సేవలు నిలిపివేసి అత్యవసర సేవలు మాత్రమే అందిస్తామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులు డాక్టర్ సతీష్, జయగోపాల్, చక్రపాణి, మానస, మునిశ్రావణిలతోపాటు పలువురు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీద్రౌపదీ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి రోజా



పుత్తూరురూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు సందర్భంగా మాజీ మంత్రి రోజా అమ్మవారు, స్వామివార్లను దర్శించుకుని విషయం పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో అతిధులు



శ్రీకాళహస్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అతిధులు తాకిడి ఎక్కువైంది. కాశీ క్షేత్రంలో శివయ్యను దర్శించుకుంటే పాపాలు పోతాయని, శ్రీకాళహస్తిలో అడుగుపెడితేనే భక్తుల పాపాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. శ్రీకాళహస్తీశ్వరస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడానికి పలువురు అతిధులు విచ్చేస్తున్నారు. ఈనేపధ్యంలో చీఫ్ ఎలక్ట్రోరల్ కమిషనర్, ఐఎఎస్ అధికారి వివేక్‌యాదవ్, హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణలు విచ్చేసి స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం వీరికి ఆలయాధికారులు తీర్థప్రసాదాలు అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఆలయాధికారులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల సంపులో పడి స్వీపర్ ఆత్మహత్య!

కుప్పంరూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త : మండలంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో స్వీపరుగా పనిచేసే సెల్వమ్మ (55) అనే మహిళ శనివారం నీటిసంపులో పడి ఆత్మహత్య చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. పరమసముద్రం గ్రామానికి చెందిన మునిరత్నం, సెల్వమ్మ భార్యభర్తలు. వీరికి నలుగురు పిల్లలు సంతానం కాగా ఇద్దరికి వివాహమైంది. ఏ ం జరిగిందో తెలియదు కానీ శనివారంసాయంత్రం సెల్వమ్మ కెజిబివి పక్కనే ఉన్న మరో గురుకుల పాఠశాల వద్దకు చేరుకుంది. అక్కడ అటెండరుగా పనిచేస్తున్న మహిళకు తన కమ్మలు, ముక్కుపుడక ఇచ్చి తలతిరుగుతున్నట్లు చెప్పి వెళ్లిపోయిందని తెలిపారు. అనంతరం కొంతదూరంలో ఉన్న పెద్దనీటిసంపులో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అయితే కుటుంబ కలహాలతోనే సెల్వమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎంఇఒ, ప్రాజెక్ట్ అధికారి తదితరులు ఏరియా ఆస్పత్రి వద్దకు చేరుకుని విచారించారు.

## వైకాపా మండల కన్వీనర్‌పై అట్రాసిటీ కేసు నమోదు

కుప్పం, ఆగస్టు 17 ప్రభాతవార్త : కుప్పం మండల వైకాపా కన్వీనర్ హెచ్ఎం మురుగేష్‌పై కుప్పం పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. మల్లానూరుకు చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకుడు ప్రకాష్ మాదిగ ఇటీవల తనను మండల కన్వీనర్ కులం పేరుతో దూషించాడని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో పోలీసులు మండల కన్వీనర్ మురుగేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సమాచారం.

## పైపులైను లీకేజీ సమస్యను పరిష్కరించిన ఎంఎల్‌ఏ



శ్రీకాళహస్తి ఆగస్టు 17 ప్రభాతవార్త : పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లో గత ఐదు సంవత్స రాలుగా పాలకులు పట్టించుకోని మంచినీటి సరఫరా పైపులైను లీకేజీ సమస్య ఎంఎల్‌ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చొరవతో పరిష్కారం లభించింది. ఎంఎల్‌ఏ ఆదేశాలతో వార్డు ఇన్‌ఛార్జి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి) మరియు వార్డు అధ్యక్షులు పూలశేఖర్ మున్సి పల్ కమిషనర్ రమేష్‌బాబు సంబందించిన విభాగంలోని సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గత ఐదు సంవత్స రాల సమస్య ఎంఎల్‌ఏ చొరవతో పరిష్కారం లభించడంతో ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలోని ప్రజలు ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి, కమిషనర్ రమేష్‌బాబు, మరియు పురపాలక సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. పైపు లీకేజీ మరమ్మత్తులో మున్సి పల్ అధికారి సుధాకర్, సచివాలయం సిబ్బంది మౌనిక, మున్సి పల్ కార్యాలయం నుంచి ఫిట్టర్, తులసీరాం, మరియు సహాయకులు గురవయ్య, గిరబాబు, మహేంద్ర, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పసుపులేటిసమక్షంలో జనసేనలోకి భారీగా చేరికలు

పుంగనూరు, ఆగసు ్ట 17 ప్రభాతవార్త : నియోజకవర్గంలో జనసేనపార్టీకు ప్రజలు సంపూర్ణమద్దతు పలుకుతున్నారని, ఉమ్మడి జిల్లాల పార్టీ అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ సమక్షంలో 32 మంది పులిచర్ల నుంచి జనసేలోచేరారని నియోజవర్గ ఇన్‌చార్జి చిన్నారాయల్ అన్నారు. ఈ మేరకు శనివారం ఉదయం పులిచర్లనుంచి తిరుపతిలో జనసేన కార్యాలయానికి చేరుకున్న వివిధ పార్టీలకు చెందిన నాయకుల, కార్యకర్తలను హరిప్రసాద్ పార్టీ కండువా ఆహ్వానించి సత్కరించారు. పుంగనూరు నియోజక వర్గంలో ప్రజలు జనసేనకు ఇస్తున్న మద్దతు పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్నారాయల్ మాట్లాడుతూ జనసేన పార్టీలో ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పార్టీను మరింత బలోపేతం చేస్తున్నామని, త్వరలో నియోజకవర్గ స్థాయిలో పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని వివరించారు.

## భక్తిశ్రద్ధలతో మహా రథోత్సవం

పుత్తూరురూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ







ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు సందర్భంగా అమ్మవారి మహా రథోత్స వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో గరుడసేవ ఉత్స వం శ్రీకృష్ణరాయబారం దుస్సాసిని వధించి రక్తంతో తడిపిన శ్రీ ద్రౌపదీదేవి అమ్మవారి కురులు ముడుచుట కార్యక్రమం దుర్యోధన సంహారం, పాండవ విజయం, దేవి అమ్మవారి కురులు ముడుచుట కార్యక్రమం దుర్యోధన సంహారం పాండవ విజయం ఉత్స వ విగ్రహాలను రథంపై అధిరోహింపచేయు కార్యక్రమం నూతన వస్త్ర విశేష పుష్పాలంకరణతో, రథ, గజ, తురగ పదా తులతో, ఇరువది విధములుగు రాజ వేషాలతో పురవీధుల్లో బ్యాండ్ మంగళవాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణ రథం ఘటోత్కా వాహనం ఉత్స వం కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు రథం ముందర గోవింద నామస్మరణతో రథంను పురవీధుల్లో ఊరేగించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. శ్రీ ద్రౌపదీదేవి అమ్మవారిని దర్శించుకున్న నగరి ఎమ్మెల్యే

శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్ హాజరై అమ్మవారికి స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఆలయ కోవిల్‌కార్ సాల్వాకం కిష్టప్ప మొదలి ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మహా రథోత్స వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలి : ఎమ్మెల్యే



తవణంపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త: ప్రజాధనాన్ని వృధా చేయరాదని ప్రతి రూపాయని ప్రజలకు ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ప్రతాప్ రాయల్ సుందర్‌రెడ్డి అధ్యక్షత మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవకుడిగా, ప్రభుత్వ ఉద్యోగులకు సహ ఉద్యోగిగా వుంటానన్నారు. మండలంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ప్రజలకు నమ్మకం కలిగించేలా పనిచేయా లన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఆర్‌డబ్ల్యుఎస్, వైద్యఆరోగ్యశాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలతాగే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు అవగాహన కల్పించి సాగువిస్తీర్ణం పెరిగేలా చూడాలన్నారు. ఈసందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. సమావేశంలో జడ్పీటీసీ భారతి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ సుధాకర్, వైద్యాధికారి ప్రియాంక, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప ంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మండల మీట్‌కు విచ్చేసిన ఎమ్మెల్యేకు మండల టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

## ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ**



ఏర్పేడు, ఆగస్టు17 ప్రభాతవార్త; మండల కేంద్రమైన ఏర్పేడు సమీపంలో వెలసిన తిరుపతి ఐఐటిలో ముందస్తు జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు శనివారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాలకు వివిధ పాఠశాలలకు చెందిన 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐఐటి డైరెక్టర్ డాక్టర్ కెఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ 2023 ఆగస్టు 23న మంగళయాన్ అంతరిక్షంలో ల్యాండింగ్ అయింది. అదే రోజుని జాతీయ అంతరిక్ష దినోత్స వంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత ఆసక్తిని కలిగించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు భారతీయ సాంకేతిక విద్యా సంస్థల డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ తెలిపారు. అదేవిదంగా శాస్త్ర సాంకేతిక రంగంలో ఎన్నో సేవలను అంధించిన డాక్టర్ అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు 23వ తేది వరకు క్విజ్, పెయింటింగ్, ప్రాఎక్టు ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ టివి రమణారెడ్డి, ఇస్రో డాక్టర్ మనిష సక్సే నా,, డాక్టర్ రోషన్ శ్రీవాత్స వ ఐఐటి ప్రొఫెసర్లు, విద్యార్థులులు పాల్గొన్నారు.

## ముచ్చివోలులో స్వచ్ఛభారత్

శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. పంచాయతీల అభివృద్ధికి గుర్తింపుకు సంబంధిత శాఖ మంత్రి డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చొరవ చూపుతున్నారు. గ్రామాల్లోని పార్టీ క్యాడర్‌ను చైతన్యవంతుల్ని చేస్తున్నారు. అంతేకాక ప్రతి పనికి కాసులే అవసరం లేదని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచిస్తున్నారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి గ్రామంలోని నాయకులతో సమన్వయం చేసుకొని ఇంటింటికి స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో భాగంగా తడిచెత్త పొడి చెత్తలను వేయటానికి ఇంటింటికి రెండేసి బుట్టలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి వినోద్, తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు జలగం కృష్ణమ నాయుడు, యూనిట్ ఇన్‌చార్జి శానం పురి నరసయ్య, బూత్ ఇన్‌చార్జి పుల్లూరు మురళీమోహన్‌రెడ్డి, శానం పురి నారాయణ, ఐటిడిపి ఇన్‌చార్జి విజయభాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.